# ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసిన మత్స్యకాల సంఘాల నాయకులు

నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 14. పట్టపు కులానికి మద్దతు తెలియజేస్తున్నామని వెల్లడి మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తోంది వివిధ సమస్యలను ఎంపీకి వివరించిన నాయకులు మత్స్యకారుల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం నెల్లూరులోని విపిఆర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య నేతలు కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. తీరంలోని అనేక సమస్యలను పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా సమాఖ్య ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్రంలో 14 మత్స్యకార ఉపకులాలలో ఒక కులమైన పట్టపు సామాజిక వర్గానికి రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య సంపూర్ణ మద్దతు తెలిపినట్లు వివరించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. బోట్ల విషయంలో శాశ్వత పరిష్కారం కొరకు తమిళనాడు, పాండిచ్చేరి ప్రభుత్వాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి ఆ బోట్లు రాకుండా ఇరు రాష్ట్రాల బోట్ల అసోసియేషన్‌తో చర్చలు జరపాలన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అందుబాటులో ఉన్న నేపథ్యంలో స్థానిక మత్యకారులకు 50 బోట్లు కొనుగోలుకు 20% సబ్సిడికి ప్రత్యేక నిధులు మంజూరు చేయవలసినదిగా కోరారు. రామాయపట్నం పోర్టుకి అనుబంధంగా వస్తున్న బి.పి.సి.యల్, ఇండోసోల్ సోలార్ వంటి పరిశ్రమలలో స్థానిక మత్సకారులకు 45% ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అంతేకాక కలుషిత జలాలు పరిశ్రమల వారు సముద్రంలో కలవకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. మత్సకారుల సముద్ర వేటకు ఉ



పయోగపడే నది ముఖ ద్వారాలలో పూడిక తీత పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. సుమారు 2.50 లక్షల జనాభా కలిగిన పట్టపు సామాజిక వర్గానికి పట్టపు కార్పోరేషన్ ఏర్పాటు చేసేలా ప్రయత్నించాలన్నారు. ఎంపీని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అర్జున్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల వాసు, జిల్లా అధ్యక్షులు వావిళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్ రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# వైసిపి సిటీ ఆఫీస్ లో ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 14. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు రాంజీ నగర్ వైసిపి సిటీ ఆఫీస్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వైసీపీ నేతలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైసిపి స్టేట్ సెక్రెటరీ పెర్నాటి కోటేశ్వర రెడ్డి వైసిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లి నిర్మల స్టేట్ ఎస్సి సెల్ జాయింట్ సెక్రటరీ రఘు,వైసిపి జిల్లా యాక్టివిటీ సెక్రటరీ, కార్పొరేటర్ జయలక్ష్మి వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాహుల్ వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రీత్ రెడ్డి 3,4,54,డివిజన్ ఇంచార్జ్ లు నారాయణ రెడ్డి సంధాని మస్తాన్, వైసిపి నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. పెర్నాటి కోటేశ్వర్ రెడ్డి ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడ్డారని తెలిపారు. రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల మూలంగా ఈరోజు.. అట్టడుగు వర్గాల ప్రజలు.. అన్ని హక్కులు అందుకుంటూ సమాజంలో స్వేచ్ఛగా,గౌరవంగా జీవిస్తున్నారని తెలిపారు.

# ఇందిరా నగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు






కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 14 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కావలి పట్టణంలోని ఇందిరా నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను స్థానిక బిఆర్ అంబేద్కర్ కమిటీ సభ్యులు ఆ మారి, కిరణ్ కుమార్, విజయ్, కొండలరావు, శేఖర్, పవన్ ల ఆధ్వర్యంలో జరిగాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రసాద్ రావు, మాణిక్యరావు, కుందుర్తి కిరణ్, గంధం ప్రసన్నాంజనేయులు పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో ప్రతి ఒక్కరికి సమానత్వం, సామాజిక న్యాయం అందించేందుకు కృషి చేశాడన్నారు. అనంతరం అంబేద్కర్ ఆశయ సాధన నాయకురాలు జి. సాధన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఉన్నత విద్యావంతుడు, రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. అంబేద్కర్ దేశ ప్రజలు స్వేచ్ఛ, స్వతంత్రాలతో, పరస్పర గౌరవంతో, వసుదైక కుటుంబంలా కుల మత భేదాలకు అతీతంగా జీవించాలనే దృఢ సంకల్పంతో రాజ్యాంగాన్ని రచించాడన్నారు. అటువంటి మహనీయుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట లో ఘనంగా 'విశ్వమానవుడి' జయంతి ఉత్సవాలు.. కదంతొక్కిన టీడీపీ ఎస్సీ విభాగం..

**దళితుల ఆత్మగౌరవ పోరాటానికి అంబేద్కర్ స్ఫూర్తి.. ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలి: ఎమ్మెల్యే పిలుపు.. ఆధునిక భారత శిల్పి అడుగుజాడల్లో నడుద్దాం.. నియోజకవర్గంలో మిన్నంటిన జై భీమ్ నినాదాలు...**

సూళ్లూరుపేట, పెన్ పవర్, ఏప్రిల్ 14 సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని, బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. ఆత్మగౌరవమే ఆయుధం ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ.. "అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదు, ఆయన ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేసిన మహోన్నత శక్తి. దళితులు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది. ప్రతి ఒక్కరూ విద్యావంతులై, ఆర్థికంగా ఎదిగినప్పుడే సమసమాజ స్థాపన జరుగుతుంది" అని ఉద్ఘాటించారు. సమాజ అభివృద్ధికి అంబేద్కర్ బాట అంబేద్కర్ ఆలోచనలు బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ మార్గదర్శకమని, ఆయన కన్న కలలను సాకారం చేసేందుకు ప్రతి కార్యకర్త పునరంకిత భావంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమించడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప గౌరవమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎస్సీ నాయకులు, పార్టీ శ్రేణులు మరియు అభిమానులు భారీ సంఖ్యలో



పాల్గొని అంబేద్కర్ ఆశయాలకు జయాభవం పలికారు.

# యాలకలు క్షేత్ర సందర్శనలో శిక్షణ పొందిన సిబ్బంది

పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 14, నియోజకవర్గ పరిధిలోని వి.కోట ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి,అర్.ఎస్.కె. సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండలం లోని యాలకలు గ్రామంలో క్షేత్ర సందర్శన మంగళవారం జరిగింది. యాలకలు గ్రామపంచాయతీ పరిధిలో వేరినాగేపల్లిలో నరేంద్ర పొలంలో అమలు పరుస్తున్న ప్రకృతి సేద్య విధానాన్ని ఆచరణ విధానాలను సిబ్బందికి అధికారులు తెలిపారు.ముఖ్యంగా ద్రవ జీవామృతం, ఘనజీవామృతం తయారీ విధానం వాటి ఉపయోగాలు ప్రత్యక్షంగా చేసి చూపారు.ప్రస్తుతమున్న పంట పరిస్థితుల్లో మామిడిలో పూత పిందె రాలకుండా ఎగ్ అమీన్ యాసిడ్ వివిధ రకాల కషాయాలు పిచికారి చేయడం వల్ల నియమాస్త్రం,బ్రహ్మాస్త్రం, పంచపత్ర కషాయం, దశపర్ణిక కషాయాలు వాడడం వలన మామిడితో కూడిన జామ,బొప్పాయి,అరటి, ఆపిల్,వాటర్ యాపిల్ అవాకాడా,ఆమ్లా ఉసిరి,జాక్ ఫ్రూట్,ఆరో మ్యాటిక్స్ ప్లాంట్స్, మునగ,టొమాటో,అలసంద,పైరు పంటలతో పాటు పలు పంటలను ఒకే వ్యవసాయ క్షేత్రంలో అమలుపరుస్తున్న విధానం వల్ల ఎక్కడా పూత పిందె రాలే పరిస్థితి కానీ చీడపీడల ఉధృతి గాని ఎక్కువగా ఎక్కడ కనిపించలేదన్నారు.ప్రతి 20 రోజులకు ద్రవ జీవామృతం పారించడం వలన మొక్కల్లో పలు మొక్కలు ఒకే క్షేత్రంలో జీవవైవిధ్యంతో కూడిన పంటల సాగు వల్ల నాణ్యమైన రసాయన ఎరువులు లేని ప్రకృతి సేద్యవిధానం ప్రతి రైతు అమలు పరచాలని సభ్యులకు తెలిపారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ వినాయకశీ, విజయమ్మలు వరిలో ఏ గ్రేడ్ మోడల్ వేరుశనగలు ఏ గ్రేడ్ మోడల్ చార్ట్ రూపంలో వేసి తెలిపారు.అదే విధంగా విత్తన గుళికలు ప్రాముఖ్యత విత్తన గుళికల తయారీ విధానాన్ని తద్వారా నీటి ఆధారిత నేల ఆధారిత తెగుళ్లు



విత్తనానికి సోకకుండా , అదేవిధంగా నీరు లేకపోయినా వర్షం పడకపోయినా విత్తన గుళికలను బంజరు భూముల్లో గాని హాఫ్ మూన్ మోడల్ లో గాని,కాంటూర్ కందకాల్లో గాని వెదజలినట్లయితే వర్షం పడిన తర్వాత అవి మొలకెత్తి పచ్చదనాన్ని సంతరించుకుంటాయన్నారు.ఈ విధానం వలన కరువు నివారణలో బంజర భూముల సాగుకు అనుకూలమని తెలిపారు.వెరీనాగేపల్లి గ్రామ సి.అర్.పి. జలంధర్ రైతుకు ఘనజీవామృతం ద్రవ జీవామృతం,పాస్ఫో బ్యాక్టీరియల్ కల్చర్, అజొల్లా వివిధ కషాయాల తయారీలో రైతుకు సహకరించి అమలుపరిచేటట్టు రైతులకు తెలియజేస్తున్నట్టు తెలిపారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి వి.కోట రైతు సేవాకేంద్ర సిబ్బంది ప్రకృతి సిబ్బంది ప్రత్యక్షంగా ప్రయోగపూర్వకంగా తెలుసుకోవడం జరిగింధని మండల వ్యవసాయ శాఖా అధికారి అప్పోజి తెలిపారు.

# పర్వతంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని విమర్శించే స్థాయి టిడిపి మహిళలకు ఉందా

నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 14. వైసిపి కార్యాలయంలో వైసిపి మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు బెల్లంకొండ వాణి నాయుడు పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు.. నిన్నటి రోజున కొంతమంది టిడిపిలోని మహిళలు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించడం అత్యంత బాధాకరమన్నారు.వారిని విమర్శించే స్థాయి..టిడిపి మహిళలకు ఉందా అని ప్రశ్నించారు.నెల్లూరు నగరంలో చెట్లు నాటడం పేరుతో జరుగుతున్న దోపిడీని మా నాయకుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు తప్ప ఎవరిని వ్యక్తిగతంగా మాట్లాడలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న కోట్ల రూపాయల అవినీతిని చంద్రశేఖర్ రెడ్డి బట్టబయలు చేయడంతో.. టీడీపీ మహిళా నేతలకు ఆగ్రహం వచ్చినట్లుందన్నారు. ఇలాంటి చౌకోబారు విమర్శలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. టిడ్కో ఇళ్ళ..గురించి టిడిపి మహిళా నేతలు విమర్శించడం సిగ్గుచేటని.. టిడిపి



ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ ఇళ్లకు.. తెలుగుదేశం పార్టీ రంగులు వేయలేదా చెప్పాలన్నారు.ఇలా ప్రజాధనాన్ని తెలుగుదేశం పార్టీ దుర్వినియోగం చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. మహిళలపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణను.. తిడితే తెలుగుదేశం పార్టీకి ఉలుకెందుకని ప్రశ్నించారు.నెల్లూరును దోమల రహిత నగరంగా చేస్తామని టిడిపి నేతలు పదేపదే మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. నగరంలో చాలా చోట్ల కాలువల్లో చెత్త పేరుకుపోయి.దుర్గంధం వ్యాపిస్తూ దోమలతో.ప్రజలు అంటువ్యాధులు, చర్మ రోగాల బారిన పడుతున్నారని అన్నారు. నెల్లూరు నగరంలోని ఉయ్యాల కాలువ దుస్థితి అందుకు నిదర్శనం అన్నారు. నగరంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనులన్నీ.అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారాయన్నారు.కూటమి ప్రభుత్వంలో మహిళలకు అసలు భద్రతే కరువైందని.. మహిళలపై రోజుకు అఘాయిత్యం వెలుగులోకి వస్తుందన్నారు. ఇంకోసారి మా నాయకులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురించి కానీ. జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గురించి చౌకబారు విమర్శలు చేస్తే.ఊరుకోబోమని హెచ్చరించారు.కార్యక్రమంలో వైసిపి మహిళా నేతలు రమీజా, సుహాసిని, దానం శశి, సుజాతమ్మ,ఇందిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మున్సిపాలిటీలో బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 14. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ 3వ వార్డు కౌన్సిలర్ అందే పెంచల ప్రత్యూష 17వ వార్డు కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, ఆయన దేశానికి చేసిన అపూర్వ సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను ప్రజలలో నెలకొల్పడంలో ఆయన చేసిన కృషిని ప్రముఖులు ప్రస్తావించారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ గౌరవనీయమైన రోజున 3వ వార్డు కౌన్సిలర్ అందే పెంచల ప్రత్యూ జన్మదినం కూడా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కమిషనర్ ఇతర కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వర్ణ చంద్రగిరి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

తిరుపతి :పెన్ పవర్, ఏప్రిల్ 14, స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి నమూనాను ఆదర్శంగా తీసుకొని, స్వర్ణ చంద్రగిరి ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, స్వర్ణ చంద్రగిరి అభివృద్ధి అంశంపై తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, స్వర్ణ చంద్రగిరి ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి సుశీల దేవి మరియు ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నూతన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, చిరుధాన్యాల సాగుపై రైతులను ఆకర్షిస్తూ పీఎండీఎస్ కిట్లను అందించాలని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పాల ఉత్పత్తి అభివృద్ధి, రైతు బజార్ల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ఉద్యానవన రంగంలో మామిడి తోటల అభివృద్ధికి మ్యాంగో ఫ్రూట్ కవర్ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. చంద్రగిరి పరిధిలోని చెరువులను గుర్తించి, మత్స్యకారులకు జీవనోపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# మానవ రూపంలో ఉన్న దైవ సమానులు అంబేద్కర్..





బుచ్చి అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.. అంబేద్కర్ గొప్ప నాయకుడే కాదు మానవ రూపంలో ఉన్న దైవ సమానులని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు. బుచ్చి మున్సిపాలిటీలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ముందుగా కే యం హాస్పిటల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కూటమి నాయకులు మహిళలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించి కేకును కత్తిరించి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద గొప్ప రాజ్యాంగాన్ని రచించి సమానత్వాన్ని చాటి చెప్పిన నేత అంబేద్కర్ అన్నారు. అంటరానితనం నిర్మూలించి అందరికీ సమానత్వం కల్పించారన్నారు. అంబేద్కర్ ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనాలకు అనుగుణంగా టిడిపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అమరావతి రాజధాని లో ప్రభుత్వం ఆధ్వర్యంలో 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, అంబేద్కర్ యువసేన అభిమానులు పాల్గొన్నారు.



# బాబా సాహెబ్ కు కాకాణి ఘన నివాళి



నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 14. శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా శాసన మండలి సభ్యులు మేరీగ మురళి ధర్ సూళ్లూరుపేట మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు మేక పాటి విక్రమ్ రెడ్డి రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి

# దామరమడుగు లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 14. దామరమడుగు గ్రామ పంచాయతీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీ దాసరి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో గ్రామంలో ఇప్పటికే చేపట్టిన పల్లె అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మరిన్ని కార్యక్రమాలు అమలు చేసి గ్రామ అభివృద్ధికి అందరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి బుచ్చి మండల రూరల్ అధ్యక్షులు శ్రీ బెజవాడ జగదీష్ పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని, శ్రీ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో దామరమడుగు గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, గ్రామ ప్రజలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# గంజాయి అక్రమ రవాణాలో ముగ్గురు అరెస్ట్. 80000 విలువ గల 4 కేజీల గంజాయి స్వాధీనం.





తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 14. ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయిని అక్రమంగా తరలించి విక్రయాలు జరిపే ముగ్గురు నిందితులను తిరుపతి ఈస్ట్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 80,000 విలువ గల నాలుగు కేజీల గంజాయిని స్వాధీనపరుచుకున్నారు.. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ కు చెందిన బి విలవన్, కాంచీపురం జిల్లా శ్రీ పెరంబదూర్ చెందిన ఆర్ ఆదిత్య కుమార్ ఒరిస్సా నుండి 10 కేజీల ఎంజాయ్ ని తీసుకొచ్చి తిరుపతిలో 6 కేజీలు విక్రయించారు. తిరుచానూరుకు చెందిన రోహిత్ జగ్గిరెడ్డి కి మిగిలిన







నాలుగు కేజీల గంజాయిని విక్రయించేందుకు లక్ష్మీపురం సర్కిల్ వద్ద ఉండగా పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను తహసిల్దార్ వద్ద హాజరు పరిచి అనంతరం కోర్టు యందు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించినట్లు తిరుపతి ఈస్ట్ సిఐ శ్రీనివాసులు వెల్లడించారు.

# వేమిరెడ్డి దంపతుల చేతుల మీదుగా నిరుపేదలకు పట్టాల పంపిణీ కార్యక్రమం





నెల్లూరు రూరల్ ( విడవలూరు). పెన్ పవర్, ఏప్రిల్ 14, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం మండలం ముదివర్తి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీలకు ఇళ్ల స్థలాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ ప్రాంతానికి జై భీమ్ నామకరణం చేశారు 63 మంది ఎస్సీలకు ఇంటి పట్టాల పంపిణీ చేసిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు బీద రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు గత 25 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 63 మందికి ఇంటి స్థలాల పట్టాలు అందజేసిన నేతలు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేశారు అని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ లకు ఇళ్ల స్థలాలు అందజేయడం చాలా సంతోషంగా ఉంది. అందుకే ఈ ప్రాంతానికి జై భీమ్ నగర్ గా నామకరణం చేస్తున్నాం. ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలన్నదే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం. గత ప్రభుత్వ తప్పిదాలను ఈ ప్రభుత్వం సరి చేస్తోంది. చంద్రబాబు నాయుడు పాలనలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది.

నిరంతరం పేద ప్రజలకు ఏం అవసరాలు ఉన్నాయో అవన్నీ చూసుకుంటూ పాలన సాగిస్తున్నారు ఒక గ్రామం ఐకమత్యంగా ఉంటే ఆ గ్రామంలో ఎన్ని అభివృద్ధి పనులు చేసుకోవాలో అన్ని చేయగలం. నాయకులు గ్రామాభివృద్ధికి పాటు పడి ప్రజలకు అండగా నిలవాలి ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి జనసైనికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# దర్శనాల పేరుతో శ్రీవారి భక్తులను మోసం చేస్తున్న ఇరువురు అరెస్ట్.

తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 14. తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి వస్తున్న శ్రీవారి భక్తులను దర్శనాల పేరుతో మోసం చేస్తున్న ఇరువురు ముద్దాయిలను తిరుమల పోలీసులు అరెస్టు చేశారు. చిత్తూరు జిల్లా పెనుమూరు మండలానికి చెందినకామసాని పవన్ కుమార్ రెడ్డి ఏ పవన్ కుమార్ ఏ నాగరాజ్. బొడిరెడ్డి చెన్నకేశవులు రెడ్డి లు ఫేస్ బుక్, వాట్సప్, ఇంస్టాగ్రామ్, వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా "శ్రావణ్ కళ" అనే పేజీ పేరుతో ఆకర్షణీయమైన పోస్టులు పెట్టి, శ్రీవారి వీఐపీ దర్శనం, వసతి కల్పిస్తామని చెప్పి అమాయక భక్తులను మోసం చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. భక్తుల నుండి యూపీఐ ద్వారా డబ్బులు స్వీకరించి, ఎటువంటి దర్శనం, వసతి కల్పించకుండా మోసం చేసినట్లు గుర్తించారు. టీటీడీ విజిలెన్స్ విభాగం ఫిర్యాదు మేరకు తిరుమల 2 వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుచేసి విచారణ చేపట్టగా, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి మొబైల్ ఫోన్లు, బ్యాంకు పాస్‌బుక్స్ స్వాధీనం చేసుకుని, సోషల్ మీడియా



చాట్స్, యూపీఐ లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు స్వాధీనపరచుకున్నారు. దర్యాప్తులో నిందితులు ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన అనేకమంది భక్తులను ఇదే విధంగా మోసం చేసినట్లు వెల్లడైంది. నిందితులను కోర్టు యందు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించారు. ఇటువంటి మోసాలపై నిరంతరం నిఘా ఉంచి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తాము" అని తెలిపారు. అలాగే ప్రజలకు కొన్ని సూచనలు తెలుపుతు, శ్రీవారి దర్శనం టిక్కెట్లు కేవలం అధికారిక TTD వెబ్‌సైట్ లేదా అనుమతించబడిన కౌంటర్ల ద్వారానే పొందాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే దర్శనం/వసతి ప్రకటనలను నిర్ధారించుకోకుండా నమ్మవద్దని, అపరిచితులకు UPI ద్వారా డబ్బులు పంపించవద్దని తెలిపారు. అనుమానాస్పద సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# అమరావతి లో ఘనంగా బి ఆర్ అంబేద్కర్ జయంతివేడుకలు





అమరావతి .పెన్ పవర్, ఏప్రిల్ 14, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అమరావతి సత్తనపల్లి క్రాస్ రోడ్ వద్ద మెయిన్‌రోడ్డుపై ఉన్న అంబేద్కర్ విగ్రహాని కి అంబేద్కర్ విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా. బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు బవిరిశెట్టి హనుమంతరావు నాయుడు రాంబాబు మండల వైసీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఒంటరి ఏనుగు హల్చల్

చంద్రగిరి : తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలం బి.కొంగరవారిపల్లెలో ఒంటరి ఏనుగు ఆదివారం రాత్రి బీభత్సం సృష్టించింది. అర్ధరాత్రి గ్రామంలోకి వచ్చిన ఒంటరి ఏనుగు.. పంట పొలాలపై దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేసింది. ఒంటరి ఏనుగు గ్రామ పరిసరాల్లోకి చొరబడి, అర్ధరాత్రి ఏనుగు భీకర శబ్దాలతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రైతులు పండించిన వరి పంట, ట్రైలర్,ఫెన్సింగ్ కూసాలు, నీటి పైపులను ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేసాయి. పుంగనూరు నియోజకవర్గం, పులిచర్ల మండలం నుంచి యల్లంపల్లికి మూడు గజరాజులు చేరినట్లు రైతులు అనుమానిస్తున్నారు. వెంటనే ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు గ్రామస్తులు తెలియజేశారు. అటవీశాఖ అధికారులు ఒంటరి ఏనుగును అటవీప్రాంతంలోకి తరిమేందుకు, బాణా సంచా పేలుస్తూ, డప్పు శబ్దాలతో ప్రయత్నించారు. ఒంటరి ఏనుగు ఒక్కసారిగా అటవీశాఖ సిబ్బందిపై

